జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శనివారం 26,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ ,చైర్మన్, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ శ్రీమతి బి. ప్రతిమ ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జడ్జి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.







# కేటీఆర్, కవిత రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం

- రేపటి రజతోత్సవ సభకు తరలేందుకు సన్నాహాలు
- కేసీఆర్ ప్రసంగం పై కార్యకర్తల్లో కోటి ఆశలు
- గ్రామాల్లో బిఆర్ఎస్ గద్దెలకు రంగులు
- అన్ని వర్గాల ప్రజలను తరలించేందుకు సన్నాహాలు




**వరంగల్ బ్యూరో (ప్రజాజ్యోతి):**

బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు కేటీఆర్, కవిత రావడంతో రెండు రోజుల్లో కార్యకర్తల్లో ఉత్సాహం మరింత పెరిగింది. రేపు హనుమకొండ జిల్లా ఎలుకుర్తి లో జరిగే సభ సక్సెస్ చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ.. సభ ప్రాంగణం వద్ద జరిగే ఏర్పాట్లను గ్రామాల్లో చర్చిస్తున్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభ అసలు జరుగుతుందా..? అనే అనుమానాలు తలేత్తిన తరుణంలో పార్టీ ముఖ్య నాయకులు సభ నిర్వహణకు అన్ని అనుమతులు తీసుకొని సభను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సభ నిర్వహణకు ఎలాంటి అనుమానాలు లేకుండా కార్యకర్తలకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించడంతో ప్రతి గ్రామము నుండి కార్యకర్తలు తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో కొంతమేరకు కార్యకర్తలు, ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా పెద్ద మొత్తంలో తరలేందుకు సిద్ధమవుతున్నారు. సభకు వచ్చే వారికీ తాగు నీరు, మజ్జిగ తదితర ఏర్పాట్లు చేయడంతో తెలంగాణ లోని అన్ని జిల్లాల ప్రజలు తరలెందుకు సిద్ధపడుతున్నారు. సభ ఏర్పాట్ల గురించి ప్రచారం పెద్ద మొత్తంలో జరగడంతో అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

**కేసీఆర్ ప్రసంగం పై కార్యకర్తల్లో కోటి ఆశలు..**

కేసిఆర్ ప్రసంగంపై బిఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. చాలా రోజుల తర్వాత కేసిఆర్ ప్రజల మధ్యకు వస్తుండడంతో.. ఈ సభ ప్రాంగణంలో ఆయన ప్రసంగంపై చర్చలు జరుగుతున్నాయి. ఉద్యమ పార్టీగా పేరుగాంచిన టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పోరాటమే ద్యేయంగా రాష్ట్ర సాధన వరకు కేసిఆర్ మాటలే ఈ పార్టీకి భవిష్యత్తును కల్పించాయి. అధికారం కోల్పోయిన తర్వాత కేసీఆర్ ప్రసంగం పట్ల కార్యకర్తలు ఎంతగానో ఆసక్తి ఎదురు చూస్తున్నారు. రజతోత్సవ సభ ప్రాంగణం నుండి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి సూచన చేయనున్నారని ఎంతో ఆసక్తిగా కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు.

వివరాలు 2లో..



## మృతురాలి కుటుంబానికి క్వింటా బియ్యం ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

### – నిరుపేదల ను ఆదుకోవడమే నా లక్ష్యం



**రాయపర్తి ,ఏప్రిల్ 25 ,ప్రజా జ్యోతి.**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం లోని రాగన్న గూడెం గ్రామంలో పరుపాటి రాధమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింట బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, మహేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎద్దు రమేష్, నేతవత్ శ్రీధర్,స్థానిక పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కంది ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సరికొండ రాజిరెడ్డి కార్యదర్శి కోలా యాకయ్య,పార్టీ ముఖ్య నాయకులు సరికొండ యాకుబ్ రెడ్డి, మధుకర్, రెంటల రాజిరెడ్డి, చిన్న బిక్షపతి, రాంబాబు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో ఉగ్రవాద దాడి పిరికిపంద చర్య

### -కోడిమాల శ్రీనివాసరావు, ఠాగూర్ రతన్ సింగ్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** నగరంలోని ఏవివి జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు కాశ్మీర్ లోని పెహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ, ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక పర్యాటకులకు ఆత్మకు శాంతి చేకూరాలని శుక్రవారం కొవ్వొత్తులతో ర్యాలీ మరియు నివాళులు అర్పించడం జరిగినది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై దాడి అతి నీచమైనదని దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని మరియు భారత ప్రభుత్వానికి మేము అండగా ఉంటామని మరి ఈ దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని కోడిమాల శ్రీనివాసరావు మరియు ప్రముఖ పర్యావరణవేత్త ఠాగూర్ రతన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు సిహెచ్ రమణ ,అఖిల్ , దేవిశ్రీ ప్రసాద్ సాకేత్ ,సాయి హర్షిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత ను కుటుంబ సమేతంగా కలిసిన వేల్పుల అఖిల్ యాదవ్ దంపతులు



**సంగెం,ఏప్రిల్25 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లాలో భద్రకాళి అమ్మవారి దర్శనం నిమిత్తం వచ్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను వరంగల్ జిల్లా టీజెఎస్ ఎఫ్ ఉపాధ్యక్షులు అఖిల్ యాదవ్ దంపతులు ఆమెను కలిశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు యర బాలకృష్ణ,జాగృతి నాయకులు జున్న రాజు,సుశీల్ గౌడ్ గనిపాక చరణ్ మేకల వంశికృష్ణ,వేణుగోపాల్ తదితరులు ఉన్నారు29

# కేటీఆర్, కవిత రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం..

### గ్రామాల్లో టిఆర్ఎస్ గద్దెలకు రంగులు.. అన్ని వర్గాల ప్రజలు తరలింపుకు సిద్ధం..

టిఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రచారంలో భాగంగా గ్రామాల్లో టిఆర్ఎస్ గద్దెలకు రంగులు అద్దుతున్నారు సభ ఏర్పాట్లు తరలింపు పై అన్ని వర్గాల కార్యకర్తలు గ్రామాల్లో చర్చలు మొదలుపెట్టారు దీంతో సభ కు తరలి ఎందుకు అన్ని వర్గాల ప్రజలను తరలించేందుకు కార్యకర్తలు కృషి చేస్తున్నారు. పార్టీ నుంచి అందిన ఆదేశాల ప్రకారం వాల్ రైటింగ్స్ వాల్ పోస్టర్స్ తదితర ఏర్పాట్లు నిమగ్నమైపోయారు.

### బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు బయల్దేరిన ప్రభబండి..

రేపు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా గీసుకొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొమ్మాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ఆర్చి వద్ద ఏర్పాటు చేసిన ప్రభబండిని కొబ్బరికాయ కొట్టి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ఆర్చి నుండి కొమ్మాల బస్టాండ్ వరకు తానే స్వయంగా ప్రభబండిని నడిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.



### – బిఆర్ఎస్ రజతోత్సవ మహా సభ వేళ ట్రాఫిక్ మళ్ళింపు..

రేపు ఎల్కతుర్తి గ్రామం మరియు మండలములో భారత రాష్ట్ర సమితి పార్టి యొక్క రజతోత్సవ మహా సభ ఉన్నది. మధ్యాహ్నం 12.00 గంటల నుండి మొదలయి రాత్రి 12.00 గంటల వరకు జరుగుతుంది. ఇట్టి సమయములో ట్రాఫిక్ ఆంక్షలు విధించనైనదని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమయములో ప్రయాణికులకు మరియు వాహానదారులకు ఇబ్బంది కలగకుండా దారి మల్లించనైనది. ప్రయాణికులు మరియు వాహానదారులు పోలీసులు సూచించిన దారులలో ప్రయాణించి సహాకరించాలని కోరారు. కావున మళ్ళించిన దారిలో ప్రయాణికులు మరియు వాహానదారులు వెళ్లి పోలీస్ వారికి సహాకరించగలరని పోలీస్ వారి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నుండి హన్మకొండ, వరంగల్ వయా: పర్కాల్ క్రాస్ రోడ్ ( హుజురాబాద్), ఉప్పల్, కమలాపూర్, అంబాల, ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి ఓఆర్ఆర్ మీదుగా వెళ్లాలని సూచించారు. వరంగల్, హన్మకొండ నుండి కరీంనగర్ వెళ్లే వారు.. వయా: హన్మకొండ, ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి ఓఆర్ఆర్, అంబాల, కమలాపూర్, ఉప్పల్, పర్కాల్ క్రాస్ రోడ్ ( హుజురాబాద్), కరీంనగర్ కు వెళ్లాలని తెలిపారు. సిద్దిపేట నుండి హన్మకొండ వెళ్లే వారు.. వయా సిద్దిపేట, జనగాం, హన్మకొండ. హన్మకొండ నుండి సిద్దిపేట.. వయా హన్మకొండ, జనగాం, సిద్దిపేట. హుస్నాబాద్ నుండి హన్మకొండ.. వయా.. హుస్నాబాద్, తరిగొప్పుల, హన్మకొండ వైపు వెళ్లాలని పోలీసులు తెలిపారు.

# ములుగు జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా సమావేశం

### – ముఖ్యఅతిథిగా హాజరైన గరికపాటి మోహన్ రావు

**ములుగు జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలో రాయల్ ప్లాజా హొటల్ లో భారతీయ జనతా పార్టీ జిల్లా సమావేశం బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన జరిగింది.ఆటల్ బిహారి వాజపేయి జయంతి ఉత్సవాలు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు,వక్ఫ్ చట్ట సవరణ-2025 జిల్లా సదస్సుకు సంబంధించిన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఆటల్ బిహార్ శతజయంతి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతీయ జనతా జనసంఘ్ కాలం నాటి నుండి 1980 వద్ద దశకంలో భారతీయ జనతా పార్టీగా ఏర్పడిన నుండి అటల్ బిహారీ వాజపేయి యొక్క విశిష్టత వివరించ లేనిదని అన్నారు.భారతీయ జనతా పార్టీ ఏర్పడిన మొదటి పార్లమెంట్ ఎన్నికలలో రెండు స్థానాల నుండి నేటి పార్లమెంటులో మెజారిటీగా భారతీయ జనతా పార్టీగా అవతరించిందని అన్నారు. అటల్ బిహారీ వాజపేయి ఎల్కేఅద్వానీ యొక్క సంస్కరణలు వర్ణించ లేనివని అన్నారు.రామ జన్మభూమి స్థానంలో ఉన్న బాబ్రీ మసీదు పునాదులను తవ్వించి రామ జన్మభూమి పునాదులు వేయించిన ఘనత అటల్ బీహార్ వాజపేయి లాంటి మహనీయులదని తెలిపారు.అటల్ బిహారీ వాజపేయి యొక్క పునాదులే కార్యకర్తలే నేటి ప్రధానమంత్రులుగా ఉన్నత హొదాలలో నీతితో కలిగిన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.భారతీయ జనతా పార్టీ పునాదులే అటల్ బిహారీ వాజ్పేయి ఇలాంటి మహాయోధులని అన్నారు. నాటి పునాదులే నేటి రాజకీయ నాయకులుగా ప్రస్తావిస్తున్నారని అన్నారు. వారి ఆచరణలే నేడు ఆర్టికల్ 370 రద్దు,త్రిబుల్ తలాక్,వక్ఫ్ సవరణ చట్టాలని అన్నారు.దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.ఒక ఓటుతో ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్నా కూడా ఓటు అడగలేదని అన్నారు నిజాయితీతో కూడుకున్న రాజకీయమై తనకు కావాలన్నారు.అదేవిధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోమాస శ్రీనివాస్,ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలను తుంగలో తొక్కిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.దళితులను ఏనాడు కూడా కాంగ్రెస్ పార్టీ దగ్గర తీయలేదని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప దళితులకు ఉన్నత పదవులు ఇచ్చి ఉన్నత స్థాయిని పెంచే అవకాశం లేకుండా కాంగ్రెస్ పార్టీ చేసిందని అన్నారు. 70 ఏండ్ల కాలం పాటు కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసి ఎస్సీ వర్గీకరణ చేయకుండా వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు.నేడు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. 1952 ఉప ఎన్నికల్లో ఒక పనివాని నిలబెట్టి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఓడించిన ఘనత కమ్యూనిస్టులది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈరోజు వాళ్ళు భారత రాజ్యాంగాన్ని చేతుల పట్టుకుని పినతల్లి ప్రేమను చూపిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా చేసి మంత్రి పదవికి రాజీనామా చేసేవిధంగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అడుగడుగునా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు అవమానం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీఅని అన్నారు. అదేవిధంగా వక్ఫ్ సవరణ చట్టం ములుగు జిల్లా సదస్సులో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ చట్టం అనేది రాజ్యాంగ విరుద్ధ చట్టం అని అన్నారు. పేద ముస్లింల పక్షాన ఈ చట్టంలేదని,వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లిం లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో ఉన్న వక్ఫ్ చట్టం ముస్లిం ధనికులకు మాత్రం ఉపయోగపడిందని అన్నారు. రాజకీయ ముస్లిం నాయకులకు గతంలో ఉన్న ఉపయోగపడిందన్నారు. ముస్లిం మైనార్టీలుగా ఉండి భారతదేశంలోనే వక్ఫ్ చట్టం ద్వారా 7 లక్షల ఎకరాలకు పైగా ఆస్తులను కూడబెట్టుకొన్నారన్నారు. కానీ దేశంలో ఉన్న పేద ముస్లింలకు గత వక్ఫ్ చట్టం ఎటువంటి ప్రయోజనాలు కలిగించకుండా నిరుపయోగంగా ఉందని అన్నారు. సంపాదించుకొని



ధనిక ముస్లింలు రాజకీయ నాయకులు బాగుపడ్డారని అన్నారు. వారి ఆస్తులతో దేశంలో ఉన్న పేద ముస్లింలకు మొత్తం సంపన్నులుగా చేయవచ్చు అని అన్నారు. కానీ పేద ముస్లిం అమాయకులకు ఈ చట్టం గురించి తెలియదని అన్నారు. అందుకే నరేంద్ర మోడీ పేద ముస్లింల కోసం భారతదేశంలో ఉన్న ప్రతి పేదముస్లింలకు ఉపయోగపడే విధంగా సవరణ చట్టం 2025 సరి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర కృష్ణవేణి నాయక్,చింతల పూడి భాస్కర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జవహర్ లాల్,ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల క్రిష్ణాకర్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవీంద్రాచారి, బర్తాపురం నరేష్,జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్ధన్,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి యాకుబ్ పాషా,దండిగ వెంకన్న,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండపల్లి సత్యం,ఇమ్మడి రాకేష్ యాదవ్,ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగ రాజు,వెంకటాపూర్ మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేశ్,గోవిందరావుపేట మండల అధ్యక్షుడు మార్క సతీష్,తాడ్వాయి మండల అధ్యక్షుడు తాళ్ళపల్లి లక్ష్మణ్,ఏటూరునాగారం మండల అధ్యక్షుడు వినుకొలు చక్రి,మంగపేట మండల అధ్యక్షుడు రావుల జానకి రామ్,కన్నాయి గూడెం మండల అధ్యక్షుడు దుర్గం సమ్మక్క,కొత్తగూడ మండల అధ్యక్షుడు యాద గిరి మురళి,జిల్లానాయకులు గాదం కుమార్,కారుపోతుల యాదగిరి, మల్లెల రాంబాబు, ఏరువ పాపన్న,దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి,సిద్దబోయిన సురేందర్,శ్రీను,సుభాష్, భూక్య శ్రీను,జాడి దిలీప్ తదితరులు పాల్గొన్నారు .

## సాయి ప్రకాష్ తల్లిదండ్రులను పరామర్శించిన ఎమ్మెల్యే



**వెంకటాపురం,ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు చిడెం సాయి ప్రకాష్ ఇటీవల హనుమకొండలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. శుక్రవారం మండల పర్యటనకు వచ్చిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మండల కేంద్రంలోని సాయి ప్రకాష్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులను,కుటుంబ సభ్యులను పరామర్శించి ఆధర్య పడకుండా ఉండాలని మనోధర్యం కల్పించారు. హంతకులను కఠినంగా శిక్షించే విధంగా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడాలని అన్నారు. సాయి ప్రకాష్ చిన్న వయసులోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాడని, మనసున్న మనిషిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడని అన్నారు. పిఎసిస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,బి-బ్లాక్ అద్యక్షులు చిడెం సాంబశివ రావు,సయ్యద్ హుస్సేన్,అధికార ప్రతినిధి శ్రీరాముల రమేష్,పార్టీ నా నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సకాలంలో ధాన్యం కొనుగోలు జరపాలి

**-డీఆర్డీవో మధుసూదనరాజ్ - పలు కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ**



**మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి)** రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు జరపాలని డీఆర్డీవో మధుసూదనరాజ్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండలం వీరారం, పురుషోత్తమాయగూడెం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీవో మధుసూదనరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలోని రికార్డులను పరిశీలించారు. అక్కడ ఆరబోసిన ధాన్యం రాసులను సందర్శించి తేమ శాతాన్ని పరిశీలించారు. 16. 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తక్షణమే రైతుల వారిగాం సీరియల్గా కాంటాలు పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. కొంత లారీల కొరత ఉండంతో ధాన్యం కొనుగోలు ఆలస్యం అయినట్లు రైతులకు వివరించారు. లారీ లోడ్ మిల్లో దిగుమతి కాగానే ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు సకాలంలో డబ్బులు ఎకౌంట్లో పడే విధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఏపీఎం బానోతు రాములు, సీసీ లు రుక్మిణీ,చందులాల్, సీఏ రాణి,మహిళా సంఘాల సభ్యులు,పాల్గొన్నారు.

## పెహల్గాం ఉగ్రవాదుల దాడిలోమృతి చెందిన వారి ఆత్మలకుశాంతి చేకూరాలని కోరుతూ ముస్లిం ల ప్రత్యేక ప్రార్థన



**రాయపర్తి ,ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఆలంగిరి మజీద్ లో శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం పహల్గాం ఉగ్ర వాదుల దాడిలో చనిపోయిన భారతీయుల అందరి కోసం ముస్లింలు ప్రత్యేక ప్రార్థన చేసి వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని వారి అందరికీ స్వర్గాన్ని ప్రసాదించాలని ఆ అల్లాను వేడుకోవడం జరిగినది. అలాగే ఎవరైతే చనిపోయినారో వారి అందరిని ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరడం కూడా జరిగినది. ఉగ్రదాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం గుర్తించి వారిపై తగు కఠిన చర్య లు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ఎండి నయీమ్, ఎండి రఫీ, ఎండి గౌస్ పాషా, ఎండి ఉస్మాన్, రియాజ్, రాయపర్తి మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి

**- గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలి**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**
**- ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా ర్యాలీ నిర్వహణ**




**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జనగామ బస్టాండ్ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ మలేరియాను అరికట్టాలంటే ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాలు గ్రామ స్థాయిలో నిర్వహించాలని, డ్రై డే ప్రాముఖ్యతను వివరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, నీటి గుంతల నిర్వహణ, నీటి కుళాయిలు, విసిరేసిన ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ లేకుండా, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ కంటేయి నర్స్ తదితర వస్తువులు ఇష్టానుసారం విసిరేయకుండా, కూలర్స్ లో నీటి నిర్వహణ తదితర విషయాలపై గ్రామ స్థాయిల్లో, అవగాహన నిర్వహించి నట్లయితే దోమ ద్వారా వచ్చే వ్యాధుల ను అరికట్టవచ్చని ప్రజలకు తెలియజేయాలన్నారు. దోమ తెరలు వాడే విధంగా కిటికీలకు జాలీలను, సాయ ంత్రం వేళల్లో తొందరగా కిటికీలు, తలుపులు మూయడం, చిన్న పిల్లలకు సాయంత్రం వేళల్లో పూర్తీ డ్రెస్ ధరించే విధంగా అవగాహన కల్పించడం తదితర విషయాలపై అవగాహన కల్పించాలని, దోమ కాటు నుండి కాపాడుకునే పద్దతులతో పాటు, దోమ కాటు ద్వారా వచ్చిన వ్యాధులకు సకాలములో చికిత్సలు అందే విధంగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా మలేరియా నివారణకు కృషి చేసిన సిబ్బంది టి.రవీందర్ ఎస్ యుఓ, ముస్తఫా ఫీల్డ్ వర్కర్, అలివేలు మంగ ఏఎన్ఎం, యాదలక్ష్మి ఆశ లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమములో డా.కె.మల్లిఖార్జున్ రావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ,డా. అశోక్ ప్రోగ్రాం ఆఫీసర్, డా. కమల్ హసన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## లక్షలాదిగా తరలి వెళ్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి చేద్దాం

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




**రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి** బిఆర్ఎస్ రజితోత్సవ సభకు భారీగా తరలివెళ్లి సభను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో శుక్రవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ అధ్యక్షత న రజతోత్సవ సభ. కోసం జన సమీకరణ కొరకు పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించినరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జి లు, పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

**-ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



**వెంకటాపురం,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ములుగుజిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు అధ్యక్షన షెడ్యూల్డ్ ప్రాంత చట్టాల అమలుకై మే 5న ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ.. ఐదవ షెడ్యూల్డ్ భూభాగం లో ఆదివాసుల షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు,రక్షణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై కుట్టిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసుల జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసుల చట్టాలు నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల జీవన మరణ పోరాటంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతలలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములు మరికాల(జెడ్) ,అంకన్న గూడెం(జెడ్),వాడగూడెం (జడ్)వీరబద్రారం(జడ్), వెంకటాపురం(జడ్)లలో వలస గిరిజనేతరులు భూములను ఆక్రమించి అక్రమ పట్టాలను పొందారని,సమగ్ర విచారణ జరిపి రద్దు చేయాలని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. ఆదివాసుల స్వయంపాలన సాధికారత సాధించేందుకు రూపొందించిన రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీల విస్తీరణ చట్టం(పెసా)అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఆదివాసి ప్రాంతాలలో పంచాయతీ రాజ్ సంస్థల మౌలిక స్వరూపం వాటి అధికారాలు సూచించవలసిందిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దిలీప్ సింగ్ భూరియా అధ్యక్షతన కమిటీని నియమించిందని అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతలలో గ్రామసభలకు విస్తృత అధికాంాలు సిఫార్సు చేస్తూ భూరియా కమీటి 1995లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని తెలిపారు. పీసా నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, షెడ్యూల్ ప్రాంత చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,సోడి గోపి,కేక్కెం తేజ,సూరిటి నవదిప్,మిడియం అర్జున్,బొగ్గుల రాంబాబు,బొగ్గుల రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**-ఉగ్రదాడిని ఖండిస్తున్నాం.. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి**
**-మరిపెడ జామా మస్జిద్ మౌలానా బది ఉజ్జమా**



**మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి)** కాశ్మీరులో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని,అమాయక టూరిస్టులను బలిగొన్న పాకిస్థాన్ ఉగ్రవాద దాడిని ఖండిస్తున్నామని మరిపెడ జామా మసీద్ పెద్ద మౌలానా బది ఉజ్జమా తెలిపారు. మరిపెడ మండల కేంద్రంలో ఉన్న జామా(మర్కస్)మసీద్ కమిటీ సభ్యులు జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడి కి నిరసనగా శుక్రవారం నమాజ్ ప్రార్ధనలకు చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్ధనలు చేశారు. ప్రార్ధనల అనంతరం గెస్ట్ హౌస్ ఎదురుగా గాంధీ విగ్రహం దగ్గర భారీ ఎత్తున ముస్లిమ్స్ పాల్గొని పాకిస్తాన్ ముర్దాబాద్,హిందుస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. మజీద్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు టూరిస్టులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపటం అమానవీయ ఘటన అన్నారు. యావత్ భారతదేశం కుల మతాలకతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం అన్నారు. 28 మంది పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని ఉరితీయాలని,ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయడంతోపాటు వారికి మద్దతిస్తున్న శక్తులకు గట్టి గుణపాఠం నేర్పాల్సిందేనని అన్నారు. జామా మసీద్ సదర్ రజబ్ అలీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మక్సుద్,యాకూబ్ జానీ,రిటైర్డ్ ఏఎస్ఐ అఫ్జల్ మియా, నవజవాన్ కమిటీ సభ్యులు సర్దార్, అబ్దుల్ సత్తార్,డాక్టర్ పాషా, మహబూబ్,సుభాన్,వలి,గౌస్, పాషా, మోమిన్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఊకె రామన్నకు విప్లవ జోహార్లు



**కొత్తగూడ ఏప్రిల్ , 25 (ప్రజాజ్యోతి):** కొత్తగూడ మండలం వేలిబెల్లి గ్రామంలో సిద్దబోయిన జీవన్ అధ్యక్ష తన కా,,ఊకె రామన్న సంతాప సభ జరిగింది. ఈ సభలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ఎస్కే మదర్ మాట్లాడుతు కా,,రామన్న ఎంచగూడెం గ్రామంలో పేద ఆదివాసీ తెగలో 1969లో జన్మించారని,రామన్న కు ఇద్దరు కొడుకులు,ఇద్దరు కూతుళ్ళు తన జీవిత భాగస్వామి 15సంవత్సరాల క్రితంలో మరణించిందని అన్నారు. 1978లో కామ్రేడ్ పాలడుగు కృష్ణన్న నాయకత్వంలో పార్టీ సభ్యత్వం పొందారని,పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శిగా,రైతు కూలీ సంఘం మండల,డివిజన్ నాయకుడు గా పనిచేశారని,సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ సిద్ధాంతాలకు, రాజకీయాలకు కట్టుబడి నమ్మి పనిచేశారని తెలియజేశారు. ఈప్రాంతంలో ఆనాడు వివిద విచ్ఛిన్నకర శక్తులు చేస్తున్న దాడులను,దౌర్జన్యా లను, హత్యా రాజకీయాలను ఎదిరించడంలో కా,,రామన్న ముందుండి పోరాడాడని అన్నారు. ఆదివాసీ,పేద ప్రజలకు పోడు భూములు కొట్టించి సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పోరాటం చేశారు. గిరిజనులకు ప్రతి సమస్యలో రామన్న అండగా ఉన్నాడని అన్నారు. పోలీసు నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని,అక్రమ కేసులు,జైలు జీవితం గడిపారన్నారు. తన స్వంత గ్రామం నుంచి కూతుర్లు, కొడుకులు జీవిస్తున్న వేలుబెల్లి, చిలకమ్మ నగర్ గ్రామాల్లో నివసిస్తున్నారు. అనారోగ్యంతో తేదీ:13.4.2025న వేలుబెల్లిలో మృతి చెందాడు ఈరోజు కా,,రామన్న కు సంతాప సభలో నివాళులు అర్పించారు. కా,,రామన్న కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఫాఖాల కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకులు కె, భాస్కర్ రెడ్డి ,ట్టేబోయిన రామచంద్రు, గుండె శ్రీను, వల్లపు సాంబరాజ, గొగ్గెల రాంబాబు, గట్టి సాంబయ్య పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

**-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




**వెంకటాపురం,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాత్రపురం రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవ గాహన సదస్సులో భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావుతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి ఆర్ఓఆర్ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. చట్టంలో గల ముఖ్య విషయాలను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పరిష్కరించలేని సమస్యలను భూ భారతిలో సరి చేసే అవకాశం ఉందని తెలిపారు. రైతు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి విస్తీర్ణములో హెచ్చు తగ్గులు ఉంటే తక్షణమే పరిష్కరించవచ్చని తెలిపారు. గతంలో సెటిల్మెంట్ పట్టాలు ఉన్నరైతులు ధరణిలో పట్టా మార్పు చెంది వస్తుందనే దానికి కూడా పరిష్కారం వెంటనే లభిస్తుందని అన్నారు. రైతులు సాగు చేసుకునే భూములలో గతంలో సెటిల్మెంట్ భూమి అని ఉండేవి. ఇప్పుడు గవర్నమెంట్ భూమి అని చూపిస్తుందనే వాటికి రెవెన్యూ శాఖ వారు పరిశీలించి పరిష్కరిస్తారని అన్నారు. రైతులు పట్టాల కోసం గతంలో ఉన్న ఆధారాలను జతపరుస్తూ స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. భూమి పొజిషన్లో ఒకరు ఉండి పట్టా మరొకరి పేరున వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయని,అలాంటి సమస్యలకు భూభారతలో వెంటనే పరిష్కారం దొరుకుతుందని అన్నారు. వారసత్వ భూములకు సంబంధించిన వాటిని వారసత్వంలో కుటుంబ సభ్యులు అందరూ ఒప్పుకున్న తర్వాతనే పరిష్కారం అవుతుందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక సంవత్సరం గడువు ఇచ్చిందని,ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. భూభారతి చట్టంలో సమస్యలన్నీ స్థానికంగానే పరిష్కారం అవుతాయని,ఒకవేళ అక్కడ భూమి కలిగిన ఆసామి తృప్తి చెందని యెడల పై అధికారులను ఆశ్రయించే అధికారం భూభారతి చట్టంలో ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో న్యాయం జరగకపోతే ఆర్డీవో కార్యాలయం,అనంతరం జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించవచ్చని అన్నారు. గతంలో చాలాచోట్ల భూ రికార్డులలో ఒక చోట తప్పుడుగా పేరు నమోదు అయిన వారు అదే అలుసుగా తీసుకొని అక్రమ పట్టాలు చేయించుకొని పట్టాదారుగా కొనసాగుతున్నారని,భూభారత్ చట్టంలో అలాంటి పట్టాదారులను తొలగించబడుతుందని అన్నారు. రైతులకు వెసులుబాటుగా సెకండ్ లెవెల్ అప్పీల్ సిస్టం ఉందని తెలిపారు. భూభారతి చట్టానికి అటవీ భూములకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. భూమి గల రైతుకు పట్టాతో పాటు భవిష్యత్తులో భూధార్ కార్డు ఇవ్వబడుతుందని ఇందులో సర్వేనెంబర్,పట్టాదారు పేరు,విస్తీర్ణం,భూమి పొజిషన్,డిజిటల్ సర్వే రికార్డు పొందవలసి ఉంటుందని అన్నారు. రైతులు తొందరపడకుండా సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం సమయం ఇవ్వడం జరిగిందని,ఎవరు బ్రోకర్లను ఆశ్రయించి మోసపోవద్దని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో రైతుల కోసం ప్రభుత్వం వీరికి సహాయంగా ఒక ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ప్రభుత్వం కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు,రిజిస్ట్రేషన్,ముటేషన్,ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు,సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. నిరుపేదలు కుటుంబ పోషణ కోసం సాగు చేసుకునే ప్రభుత్వ భూములు,అసైన్మెంట్ భూములను కొనుగోలు చేసినట్లయితే అలాంటి భూములను కొన్న వాళ్ల పేరుమీద పట్టా చేయడం కుదరదని తెలిపారు. గతంలో భూములకు సంబంధించి రిజిస్టర్లో మార్పులు చేర్పులు చేసేవారని అలాంటి మా దృష్టికి కూడా కొన్ని వచ్చాయని తెలిపారు. అలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే ప్రభుత్వ పరంగా శిక్షార్పులు అవుతారని అన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని సలహాలు,సూచనలు చేశారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా 15 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య,ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,సయ్యద్ హుస్సేన్,మన్యం సునీల్,నాయకులు శ్రీరాముల రమేష్, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ పర్యటన వెంకటాపురం సి.ఐ బండారి కుమార్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# ధాన్యం కొనుగోలు ఆలస్యం కావద్దు తేమ శాతం రాగానే ప్రక్రియ మొదలవ్వాలి

**- జిల్లా, మండల,గ్రామ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ధాన్యం కొనుగోలు ఆలస్యం కావద్దని, తేమశాతం రాగానే కొనుగోలు ప్రక్రియ మొదలవాలని, ఓపీ ఎమ్ ఎస్ లో వెనువెంటనే వివరాలు నమోదు అవ్వాలని, రిజిస్టర్ల నిర్వహణ సరిగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, జిల్లా మండల గ్రామస్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీఓ లు, పిడి, డి ఆర్డీ ఓ, డిఎమ్ సివిల్ సప్లై, డిసిఎస్ఓ, డిసిఓ, తహసీల్దార్లు , వ్యవసాయ, మార్కెటింగ్, డిపిఎమ్, ఏపిఎం తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో శుక్రవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రతీ కేంద్రాన్ని సమీక్షిస్తూ ఏ కేంద్రానికి ఎంత ధాన్యం వచ్చింది, ఇప్పటివరకు తేమ శాతం వచ్చి కొనుగోలు అయిన ధాన్యం వివరాలను, నమోదు చేసిన ఒపీఎంఎస్ వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేసి ఒపీఎంఎస్ లో వివరాలను నమోదు చేసి ట్యాగ్ చేసిన మిల్లుకు తరలించాలన్నారు. తేమ శాతం వచ్చిన కూడా ధాన్యం కొనుగోలు చేయకపోయినా కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఒపీఎంఎస్ లో నమోదు చేయకపోయినా చర్యలు తప్పవన్నారు. అలాగే కొనుగోలు ప్రక్రియ కు సంబందించిన ప్రతీ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ ఉండాలని ప్రతీ రోజు అన్ని కేంద్రాలలో రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షాల నేపథ్యంలో తడవకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. తేమ శాతం వచ్చినా కొనుగోలు జరగకపోతే సంబంధిత కేంద్ర నిర్వాహకుల పై తప్పకుండ చర్యలు తీసుకుంటామన్నారు. గత సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగిందని ఈసారి కూడా ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా ధాన్యం కొనుగోలు సాఫిగా జరగాలని కలెక్టర్ తెలిపారు.

# పెహల్గాము ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబాలకు శాంతి చేకూరాలని కోరుతూ ముస్లింలు ప్రత్యేక ప్రార్థన

**-నల్ల బ్యాడ్జీలతో నిరసన**



**రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి** రాయపర్తి మండల కేంద్రంలోని మజ్జిద్– ఏనూర్ మసీదులో శుక్రవారం జుమ్మా నమాజ్ తర్వాత ముస్లిం సోదరులందరూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన 26 మందికి సంతాపం తెలియజేస్తూ ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని ప్రభు త్వం కఠి నంగా శిక్షించాలని మరియు మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూ రాలని వాళ్ళ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజే స్తూ ఉగ్రవాద చర్య పట్ల తీవ్రమైన నిరసనను వ్యక్తపరచడం జరిగింది.

# హనుమాన్ ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం వంకుడోత్ తండా గ్రామంలోవంకుడోత్ నితిన్ ఇంట్లో హనుమాన్ పూజ ప్రత్యేక కార్యక్రమం లో పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, ఐత రామ్ చందర్, చందు రామ్, నేతవత్ శ్రీధర్,స్థానిక పార్టీ నాయకులు సజ్జన్, గోపితదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రవాదుల దాడిపై ముస్లింల నిరసన



**టేకుమట్ల ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి**

పహల్గామ్ ఉగ్రవాదులు టూరిస్టులపై దాడి చేసిన సంఘటనను నిరసిస్తూ టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామ తవక్కల్ మజీద్ ఎదుట శుక్రవారం ముస్లింలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ కు వ్యతిరేకంగా ముస్లిం లు నినాదాలు చేశారు. తవక్కల్ మజీద్ సదర్ ఎండి కమ్రుద్దీన్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి అమానుషమని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లింలు ఎండి తాజుద్దీన్,అఫ్జల్, మొయిజుద్దీన్,షబ్బీర్, ముస్తఫా ,అక్రమ్, బియబాని, ఎండి కమ్రుద్దీన్,నసీరుద్దీన్, రఫిక్,అలీ,నూరుద్దీన్ పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-బిజెపి జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి**



**టేకుమట్ల ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి**

ఇటీవల వచ్చిన గాలి దుమారాలు,రాళ్ల వానలకు భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయి, రైతులు తీవ్రంగా నష్టపొయ్యారని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కూర సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోతకు సిద్దంగా వున్న వరిపొలాలు రాళ్ల వానకు వడ్లు నేల రాలాయి,మామిడి తోటలు,అరటి తోటలు,మొక్కజొన్న మిర్చి పంటలు నేలకొరిగాయి. పంటలు నష్టపోయి రైతులు ఆవేదన చెందుతూ ఉంటే,స్థానిక ఎమ్మెల్యే మాత్రం,తాను వ్యవసాయ శాఖా మంత్రిని కలిసి నష్ట పరిహారం కోసం విజ్ఞప్తి చేసానని కల్లబొల్లి మాటలు చెపుతున్నాడు. అకాల వర్షాలకు పంటలు పాడైన ప్రాంతాలలో,వ్యవసాయ సిబ్బందితో పర్యటించకుండానే, ఎటువంటి అంచనాలు వేయకుండానే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే చెప్పడం ఆయనకు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదనే అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న గ్రామాలలో పర్యటించి,పంట నష్టం వివరాలను సేకరించి, తగిన నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

## శాంతికి చిహ్నం అయిన ఇస్లాం.. ఇలాంటి దాడులకు వ్యతిరేకం




**మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఉన్న హౌసింగ్ బోర్డ్, సీతారాంపురం మజీద్ -యే- రెహమానియా కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కి నిరసనగా శుక్రవారం నమాజ్ ప్రార్థనలకు చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేశారు. నమాజ్ ప్రార్థనల మజీద్-యే-రెహమానియా మజీద్ కమిటీ అధ్యక్షులు సదర్ సయ్యద్ సర్వర్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్ లో భారతీయ టూరిస్టులపై అత్యంత క్రూరంగా కాల్పులు జరపడం హేయమైన చర్య అన్నారు. శాంతికి చిహ్నం అయిన ఇస్లాం.. ఇలాంటి దాడులకు వ్యతిరేకం అని పేర్కొన్నారు. రెహమానియ మజీద్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా,అప్సర్,సయ్యద్ లతీఫ్,హాజీ జహంగీర్ సాబ్,స య్యద్ అవేజ్,హమీద్ ఫయాజ్ ఖాన్,సయ్యద్ అఫ్రోజ్, యాకూబ్,రెహమాన్, సలీం,హుస్సేన్, అమీర్ బాబా,అల్లాబక్షి,సాధీర్, పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి,ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):** ్ల మండలంలోని గొర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబో తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అంతకుముందు పలువురు అధికారులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి, ఆయన ఆశయాలను తుంగలో తొక్కిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

**టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య**

**అంబేద్కర్ పట్ల మొసలి కన్నీరు కార్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ**

**మాజీ మంత్రివర్యులు విజయరామారావు**

**అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ**

**బిజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ తూర్పు ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి**

భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్ అధ్యక్షతన సుస్మిత గార్డెన్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సు (సెమినార్) లో ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ శ్రీ మల్కా కొమరయ్య, మాజీ మంత్రివర్యులు శ్రీ గుండె విజయ రామారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని, భారతదేశానికి రాజ్యాంగం అందించినవారు బాబా సాహెబ్ అంబేద్కర్. సమాజంలో సమన్యాయం ఉండాలి సమాన హక్కులు సర్వ సమాజానికి చెందాలి ఆలోచనతో రాజ్యాంగాన్ని రాయడం జరిగినది. ఇప్పుడు కూడా ఆగ్రవర్ణాల పెద్దరికంలో సమాజం మొలుగుతున్నది. ప్రతి వర్గానికి ప్రతి వ్యక్తికి సమాన హక్కులు వచ్చేవరకు పోరాడడమే అంబేద్కర్ ఆశయం అంబేద్కర్ అంటే జయంతికి వర్ధంతికి దండలు వేయడం కాదు ప్రతిరోజు అంబేద్కర్ ఆశయాల కోసం పోరాటం చేయాలి.., అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం పోరాడాలి అని పిలుపు ఇవ్వడం జరిగినదని అన్నారు. అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఇన్చార్జి రామిండ్ల బాబురావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, టి అంబేద్కర్, వర్ధన్నపేట వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు బిజెపి జిల్లా పదాధికారులు, మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గోర్ మాటీ ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి

**- జాదవ్ రమేష్ నాయక్**

**- గోర్ మాటీ సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్**

**మరిపెడ,ఏప్రిల్25 (ప్రజాజ్యోతి)**

లంబాడీల ఐక్య వేదిక డోర్నకల్ నియోజక వర్గ కమిటీ ఆధ్వర్యం లో భవసంగ్ మహారాజ్ మరియు దండి మ్యారాయా యాడీ మాకుల క్షేత్రం లో జరిగే గోర్ మాటీ ఆత్మ గౌరవ సదస్సు కు యొక్క పోస్టర్ ను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఐక్య వేదిక బృందం కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి అందరూ హాజరు అయి విజయవంత చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో జరిగే సప్త భవాని మాతలు,6 గురు జాతి గురువులు, బాలాజీ మహారాజ్, భవసంగ్ మహారాజ్,బుడియ బాపు,లింగ మసంద్,లోక మసంద్ ల భోగ్ భండార్ కార్యక్రమానికి జాతి గురువులు, సాధువులు, సంతు వులు, బావాలు, భగత్ ల చేతుల మీదుగా మాత్రమే జరిగే భోగ్ కార్య క్రమానికి హాజరు అయ్యి శనివారం ఏప్రిల్ 26 న జరిగే మాకుల భవసంగ్ మహారాజ్ వెంకటేశ్వర స్వామి వారి బండ్లు తిరిగే కార్యక్రమానికి అందరూ హాజరు అవ్వాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్య క్రమం లో జాదవ్ రమేష్ నాయక్, లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త అలాగే పూజారుల సంఘం నాయకులు బానోత్ సీతారాం నాయక్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రవి నాయక్,మరిపెడ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి,భట్టు నాయక్,మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బోడ రవి నాయక్,జిల్లా విద్యార్థి విభాగం సమన్వయ కర్త బాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్



**మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి)**

మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఐనాల మైసయ్య సస్పెన్షన్ అయినట్లు మరిపెడ ఎంపీడీవో విజయ శుక్రవారం తెలిపారు. ఎల్లంపేట ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఇటీవల గ్రామంలో విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఇట్టి నివేదికను డీఆర్డీవో మధుసూదనరాజ్ కు సమర్పించగా ఫీల్డ్ అసిస్టెంట్ను విధుల నుంచి తొలగించినట్లు తెలిపారని ఎంపీడీవో పేర్కొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ,ఏప్రిల్,(ప్రజాజ్యోతి):** మరిపెడ మండలంచిల్లంచర్ల గ్రామం లోని ప్రభుత్వ మండల ప్రాధమిక పాఠశాలలో ఈరోజు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు తెలిపారు.ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలలకు ఉచిత కంటి ఆపరేషన్ పై అవగాహన కల్పిస్తు ప్రచారం చేస్తున్న సందర్భంగా శుక్రవారంమహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామ స్థానిక ప్రభుత్వ మండల ప్రాధమిక పాఠశాలలో రివ్యూ సమావేశం నిర్వహించిన ఐనాల పరశురాములు మాట్లాడుతూ నేటి ఆదివారం రోజున మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణ లొ ఉద యం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ,ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసంమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు,ఆరోగ్యశ్రీ కార్డు జీరాక్స్ లు మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రోజు వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చు కోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకు లను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చు కోవలని కోరారు. ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల ఏరి యా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్,చిల్లంచర్ల కో ఆర్డినేటర్ ఆలువాల మంజుల మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సా నాయక్, అబ్బాయి పాలెం కో ఆర్డినేటర్ జినక క్రిష్ణమూర్తి,యల్లం పేట కో ఆర్డినేటర్ నలబోతు విజయ పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యులు సేవకు మారుపేరు..

**-ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యేరాం చంద్రునాయక్**

**-జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం**

**మరిపెడ,ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి):** ఆర్యవైశ్యులు అంటే సేవకు మారు పేరుఐక్యతకు పెట్టింది పేరని,వివాదాలకు దూరంగా ఉంటూనే, సమాజా నిర్మాణంలో భాద్యతయుతమైన పౌరులు గా ఉంటారని,కష్టపడి పనిచేసి అభివృద్ధి చెంది ఇతరులకు ఉపాధి కల్పిస్తూనే సమాజ సేవలో ముందు ఉంటారని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్‌రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో భార్గవి ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్ కుమార్,మాజీ హాక చైర్మన్ మచ్చ శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని ,ఇప్పటికే అనేక హామీలను ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. స్థానిక ఆర్యవైశ్యులు ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరించాలని కోరగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు,ప్రధాన కార్యదర్శి వేమిశెట్టి కిషోర్ కుమార్,కోశాధికారి సామ రామ్మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరెల్లి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు ,ముఖ్య సలహాదారులు,రీజియన్ అండ్ జోన్ చైర్మన్లు,అనుబంధ కమిటీలు యువజన విభాగం, వాసవి సేవాదళ్ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మరిపెడ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తీపిరిశెట్టి గోవర్ధన్ రావు,ప్రధాన కార్య దర్శి తల్లాడ సురేష్,కోశాధికారి బుద్ధశ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమశ్రీనివాస్, ఉపాధ్యక్షు లు,సహాయ కార్యదర్శులు, ఇతర కమిటీ మెంబర్లు ,మరిపెడ ఆర్యవైశ్య యువజన సంఘం,మరిపెడ ఆర్యవైశ్య మహిళా సంఘం,మరిపెడ పట్టణ ఆర్యవైశ్య సంఘం,పట్టణ యువజన సంఘం సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మచ్చ వెంకటనరసయ్య,తీపిరిశెట్టి శ్రీనివాస్,ఉప్పల నాగేశ్వరరావు,కందిబండ ప్రసాదు,కార్లపాటి మధు,తల్లాడ మధు,కాంత రావు,ఓబిలి శెట్టి వేణు,పులి శ్రీనివాస్,పువ్వాడ హరి ప్రసాద్,చకిలీల పురుషోత్తం,గుడిపాటి వరప్రసాద్, కిరణ్,అన్ని మండలాల ఆర్యవైశ్య ప్రముఖులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపులు

**భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** భూపాలపల్లి ఏరియా సింగరేణి వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఏరియా అధికార ప్రతినిధి మారుతి తెలిపారు. 18 సంవత్సరాలు లోపు వయసు కలిగిన పిల్లలకి ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ తేదీ 29 ఏప్రిల్ 2025 మంగళవారం రోజున సాయంత్రం 5 గంటలకు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభిస్తున్నమని తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు పట్టణ విద్యార్థిని విద్యార్థు లు 18 సంవత్సరాలు లోపు వయసు కల్గి ఆసక్తి కలిగిన వారు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ దగ్గర పేర్లు 28వ తేది సాయంత్రం 5 గంటల లోగా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ క్యాంప్ లో ఫుట్ బాల్ 25మంది ,వాలీబాల్ 20మంది, బాస్కెట్ బాల్ 20మంది, అథ్లెటిక్స్ 20మంది నిపుణులైన శిక్షకులచే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఉదయం సాయంత్రం నిర్వహించ నున్నట్లు తెలియజేశారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపును ఆసక్తి కలిగిన 18 సంవత్సరాల లోపు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పహల్గామ్ మృతులకు నివాళులు అర్పించిన టీఎన్జీవోస్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** కాశ్మీర్ లోని పహల్గామ్ జిల్లాలో అమాయక ప్రజలపైన తీవ్రవాదులు దాడి చేసి 28 ప్రాణాలను బలిగొన్న ఘటనను నిరసిస్తూ శుక్రవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, వరంగల్ జిల్లా కార్యాలయములో మృతులకు నివాళులు అర్పించారు. తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమాయక ప్రజల ప్రాణా లు తీయడమన్నది పిరికిపందల చర్య అని, ఈ హింసాకాండ చేసిన ముష్కరులను ఎట్టి పరిస్థితులలో వదలకూడదని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారతదేశం శాంతియు తంగా ఉన్న ప్రజాస్వామ్య దేశమని, తమదేశంలో అన్ని కుల, మతాల వారు ప్రశాంతంగా జీవనం కొనసాగి స్తున్నారు. దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. అంతేకాకుండా అదే ఘటనలో మృతి చెందిన వారికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ రెం డు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. పహల్గామ్ సంఘటనను జిల్లా సంఘం తరఫున తీవ్ర ంగా ఖండిస్తున్నామని వారున్నారు. జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదాన ందం ,సహాధ్యక్షులు హేమ నాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, వెలిశాల రాజు, దుర్గారావు, రమా దేవి, జిల్లా ప్రచార కార్యదర్శి గణేష్, సునీత నాయర్, రజిత, అంగన్వాడి టీచర్ల జిల్లా అధ్యక్షురాలు మెక ఆనిత, కార్యదర్శి భవాని జిల్లా నాయకులు భాగ్య, రామ, శోభారాణి పాల్గొన్నారు.

## జనగామ జిల్లా వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్దేశ



**రఘునాథపల్లి ఏప్రిల్ 25( ప్రజాజ్యోతి )** జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పర్శ సిద్దేశ్ నియమిస్తూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ఉన్నమండలంలోని ఖిలాషాపూర్ కు చెందిన గాదె రమేష్ గుండెపోటుతో మృతి చెందగా, ఆయన స్థానంలో సిద్దేశ్ నియమించారు. సిద్దేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు,తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మండల నాయకుడు కొలిపాక మల్లేష్,తో పాటు మండలంలోని కాంగ్రెస్ నాయకులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని మున్సిపాలిటీ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా

**-సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**



**నర్సంపేట,ఏప్రిల్25,ప్రజాజ్యోతి**

నర్సంపేట పట్టణంలో ఉన్న ప్రజాసమస్యలు పరిష్కారం చేయాలనీ,ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వలని పట్టణంలో నీటి ఎద్దటి ని నివరించాలని పేదలు గుడిసెలు వేసుకున్నకాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు, నర్సంపేట పట్టణంలో పేదలు ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పరిస్థితులలో ఉన్నారు,చుట్టూ పరదలు కట్టుకొని రేకులు వేసుకొని నివాసం ఉంటున్న పరిస్థితి ఉంది స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని స్తోమత లేక కిరాయి ఇండ్లలో నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ అన్నారు, అదేవిధంగా రేషన్ కార్డు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామనే ఆలోచనని విరామించుకోవాలని అన్నారు గడిచిన 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేనటువంటి పరిస్థితి పట్టణంలో నివసిస్తున్న అనేకమందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు అందువలన ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలకు దూరం అవుతున్న పరిస్థితి ఉంది, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, పట్టణంలో వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులలు అనేకమంది సంవత్సరం క్రితం పెన్షన్ కి దరఖాస్తు చేసుకున్నారు వారికి మంజూరు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతుందని అన్నారు నర్సంపేట పట్టణంలో మంచినీటి ఎద్దడి ఏర్పడుతుంది నాలుగు, ఐదు రోజులకి ఒక్కసారి నల్లాలు వస్తున్నాయి దీని వలన ప్రజలు నీళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు, దూర ప్రాంతాల నుండి నీళు తీసుకొస్తున్న పరిస్థితి ఉందన్నారు. నర్సంపేట పట్టణంలో పేదలు వేసుకున్న గుడిసేల కాలనీలో మంచినీరు, కరెంట్, స్ట్రీట్ లైట్స్, లేక ఇబ్బందులు పడుతున్నారని వారిని పట్టించుకోవడంలో మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాల కృష్ణ కంది కొండ రాజు, ఇప్ప సతీష్ కలకోట అనిల్, ఎండీ ఫరిదా వజ్జంతి విజయ, ఉదయగిరి నాగమణి,బిట్ర స్వప్న రుద్రరపు లక్ష్మి, పట్టణ నాయకులు జగన్నాథం కార్తీక్,బి లక్ష్మి గణిపాక విలియం కేరి, , దాసరి నరేష్ లక్కరాజు, మోలుగురి రాజు, యాకయ్య, ఐటిపాముల వెంకన్న,ఎల్లయ్య, నర్సింహా రాములు పాల్గొన్నారు.

## రాగన్నగూడెం పోచమ్మ తల్లి గుడికి మరమ్మతు పనులు ప్రారంభం

**-ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి, ఏప్రిల్ 25 ,ప్రజా జ్యోతి**

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారంరాయపర్తి మండలం లోని రాగన్న గూడెం గ్రామంలో స్థానిక నాయకుల వినతి మేరకు ఇటీవల హామీ ఇచ్చిన మేరకు పోచమ్మ తల్లి గుడికి మరమ్మత్తు పనులను శుక్రవారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన ఎస్ ఆర్ ఆర్ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, జగన్, ఎద్దు రమేష్, రాజేష్, నేతవత్ శ్రీధర్,స్థానిక పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కంది ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సరికొండ రాజిరెడ్డి, కార్యదర్శి కోలా యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు సరికొండ యాకుబ్ రెడ్డి, మధుకర్, రెంటల రాజిరెడ్డి, చిన్న బిక్ష పతి, రాంబాబు, పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



**చిట్యాల ( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 25,**

తమతో కలిసి చదువుకున్న పదవ తరగతి స్నేహితుడు దురదృష్టవశాత్తు మృతిచెందగా స్నేహితులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. మండల కేంద్రానికి చెందిన అ నుమ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 2005-6 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు 40 వేల రూపాయల ఆర్థిక సాయం మృతుని పిల్లల పేరు మీద జమచేసిన ధ్రువ పత్రాలను అందించారు. అనంతరం కుటుంబానికి మేమున్న మన భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతల మహేందర్ మురహరి భానుచందర్ ఉయ్యాల రమేష్ కల్వచర్ల రాము మహేందర్ పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**-తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి**

**-మండల కేంద్రంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ**



**గణపురం ( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 25,**

జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై టెర్రరిస్టుల దాడి అత్యంత హేయమైన, పిరికిపంద చర్య అని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి అన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ మేరకు ఎన్టీఆర్ సెంటర్ లో కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. కృష్ణమూర్తి, మార్త రమణయ్య, దూలం కుమారస్వామి గౌడ్, బోనాల శంకర్, మామిండ్ల చంద్రమౌళి గౌడ్, మచ్చిక లక్ష్మీ నారాయణ గౌడ్, వడ్లకొండ చేరాలు గౌడ్, దాసరి చంద్రమౌళి, రతన్ సింగ్, జలేందం పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో షెడ్యూల్ చట్టాల ఉనికికి పెను ప్రమాదం

**-ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి**

**-సివిల్ కోర్టుల వలే ఎల్ టి ఆర్ కోర్టుకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**-పేసా చట్టానికి లోబడి భూభారతి చట్టాన్ని అమలు చేయాలి**

**-సమగ్ర భూ సర్వే నిర్వహించాలని డిమాండ్**




**వెంకటాపురం,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం స్వతంత్ర అనంతరం,స్వతంత్రానికి పూర్వం వచ్చిన ఏజెన్సీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని,పాలకుల ఉదారవాద నిర్లక్ష్యపు విధానాల కారణంగా షెడ్యూల్ చట్టాల ఉనికికి పెను ప్రమాదం సంభవించిందని ఆదివాసి నవనిర్మాణ సేన (ఏఎన్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. భూ భారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిన సందర్భంగా వెంకటాపురం మండలంలోని పాత్రాపురం రైతు వేదికలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ రైతులతో శుక్రవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి చట్టాన్ని గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. పార్లమెంట్ చట్టాలు అయిన ఎల్టిఆర్, పేసా చట్టాల ను రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాలు అతిక్రమించ రాదని నర్సింహా మూర్తి కలెక్టర్ దివాకర టి ఎస్ ను కోరారు. గత ప్రభుత్వం తెచ్చిన 2020 పట్టాదారు పాసు పుస్తకాల చట్టం ఎల్టీఆర్ చట్టాన్ని ఉల్లఘించిందన్నారు. అదే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం అత్యంత బాధాకరం అన్నారు. భూ భారతి చట్టం ఆదివాసీలకు ఎలాంటి భరోసా కలిగించ నుందని నర్సింహా మూర్తి కలెక్టర్ ను ప్రశ్నించారు. నకిలీ సెటిల్మెంట్ పట్టాలను నియంత్రించడంలో నూతన చట్టం ఎలాంటి పాత్ర పోషిస్తుందని అన్నారు. షెడ్యూల్ ఏరియాలో వలస గిరిజనేతరుల అక్రమ పట్టాలను ముందుగా గుర్తించి రద్దు చేయాలనీ కోరారు. 1/59,1/70 ,చట్టాల అమల్లోకి వచ్చాక వలస గిరిజనేతరులు వేలాది ఎకరాల భూములు కబ్జా చేసారని అన్నారు. అందుకే షెడ్యూల్ ఏరియాలో సమగ్ర భూ సర్వే నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ బద్దత కలిగిన 1/70 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలు ఉల్లంఘిస్తున్నాయని కలెక్టర్ కు తెలిపారు. ఆబాది,గ్రామ కంఠ భూములకు షెడ్యూల్ ఏరియాలో నూతన చట్టం ద్వారా గిరిజనేతరులకు పట్టాలు జారీ చేయరాదని అన్నారు. 2014 ముందు జరిగిన సాదా బైనామాలకు మాత్రమే ఈ చట్టంలో ప్రాధాన్యత ఉంటుందని కలెక్టర్ చెప్పడంతో ఎల్.టి.ఆర్ చట్టం అమల్లో ఉన్న ఈ ప్రాంతంలో సాదా బైనామాను ఎలా ఇంప్లిమెంట్ చేస్తారని కలెక్టర్ ను నిలదీశారు. పేసా చట్టం ప్రకారం లేదా ఎల్టీఆర్ కోర్టు ద్వారా షెడ్యూల్ ఏరియాలో భూ వివాదాలను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ఎల్టీఆర్ చట్టానికి భూ భారతి చట్టం ద్వారా ఎటువంటి విఘాతం కలగబోదని హామీ ఇచ్చారు. భూ భారతి చట్టంలో ప్రతి సమస్యకు పరిస్కారం దొరుకుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,చింత సమ్మయ్య,కుంజ మహేష్,పాయం రాంబాబు,అలెం కృష్ణారావు,వెంకయ్య పాల్గొన్నారు.

# జిల్లాలో స్టేట్ టాస్క్ ఫోర్సు బృందం పర్యటన



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :**

జనగామ జిల్లాలో శుక్రవారం స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం పర్యటించింది. ప్రేమ్ కుమార్, సెక్రటరీ, తెలంగాణ రాష్ట పారా మెడికల్ బోర్డు, తెలంగాణ హైదరాబాద్, డా. అహ్మద్, ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ నేతృత్వం లోని స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం జనగామ జిల్లా లోని జనరల్ ఆసుపత్రి జనగామ, కేంద్రీయ ఔషధ స్టోర్స్, యుపిహెచ్ సి జనగామ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగాలఘనపూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘునాథపల్లి లను సందర్శించి భౌతికంగా ఉన్న మందుల స్టాక్ ను ఈ - ఔషది ఆన్లైన్ పోర్టల్ లో ఉన్న స్టాక్ తో పోల్చి చూడడం జరిగినది. రిజిస్టర్ లు, రికార్డ్ లను తనిఖీ చేసి వాటిని ఎప్పటికప్పుడు నమోదు చేయవలెనని సూచించారు. ఆరోగ్య కేంద్రాలలో మందులు కొరత లేకుండా మందులను ఇండెంట్ పెట్టుకొని ఎప్పటికప్పుడు తెప్పించుకొని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.కె.మల్లిఖార్జున్ రావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ లు పాల్గొన్నారు.

## గణపురం రెండవ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**గణపురం ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :**

గణపురం మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్, అక్షరాభ్యాస కార్యక్రమాలను అంగన్వాడి టీచర్ రేగూరి సరోజన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిడబ్ల్యుఓ మల్లేశ్వరి సూపర్వైజర్ లక్ష్మీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు ఆరు సంవత్సరాల పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ



**శాయంపేట ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :**

ఈనెల 27న జరగబోయే రజదోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ పిలుపునిచ్చారు. గండ్ర దంపతుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గాదె రాజేందర్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎలుకతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభకు ప్రజలు, యువతి యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ధైనంపల్లి కరుణ్ బాబు, రంగు మహేందర్, ధైనంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక వేగవంతం కావాలి అర్హులను మాత్రమే గుర్తించండి

### - వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :**
ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ నియోజకవర్గంకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కై జరుగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన మీద స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరామ్, హౌసింగ్ పి డి మాతృనాయక్, డిఈ, ఏఈ,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ లు, పిఆర్ ఏఈ, మండల వ్యవసాయ అధికారులతో శుక్రవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో జరుగుతున్న లబ్ధిదారుల ఎంపిక పరిశీలన గురించి జనగామ నియోజకవర్గ పరిధిలోని మండలాల వారీగా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత మందిని వెరిఫికేషన్ చేసారు. ప్రభుత్వనియమ నిబంధనలను పాటిస్తున్నారా లేదా అని అడిగారు. పూర్తి పారదర్శకంగా పరిశీలన జరగాలని, ఈ నెల 29 లోగ వెరిఫికేషన్ పూర్తి చేయాలని మే2న గ్రామ పంచాయతీలో అర్హుల జాబితాని ప్రదర్శించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వెరిఫికేషన్ టీంలో ఉన్న ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి, పంచాయతీ రాజ్ ఏఈ, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ డిఈ, ఏఈ, తదితరులు సమన్వయము గా పని చేసి ప్రభుత్వ ఆదేశాలు, నియమ నిబంధనల మేరకు అర్హులైన లబ్ధిదారులను మాత్రమే గుర్తించాలని కలెక్టర్ తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

### -మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**గణపురం,ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):**
ఈనెల 27న నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం గణపురం మండలంలోని బస్వరాజ్ పల్లి, పరశు రాంపల్లి, ధర్మారావుపేట, నగరంపల్లి ,కొండా పూర్, సీతారాంపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలను రజతోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వానించి ప్రతి ఒక్కరూ సకాలం లో సభాస్థలికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయక త్వాన్ని బలపరిచి అబద్దాల కాంగ్రెస్ సర్కార్ కి బుద్ది చెప్పాలని, దేశ రాజకీయాల్లో మార్పు తెచ్చే వేదికగా మన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. నగరంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోషణ మహేష్ బీజేపీ పార్టీని వీడి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# మండల కేంద్రంలో మలేరియా పై అవగాహన ర్యాలీ




**గణపురం,ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రలో మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రలో మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొదట ఆసుపత్రిలో మలేరియా పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మలేరియా బారిన పడిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారిణి అనూష వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సాయి సుచరిత సూపర్వైజర్ రాజేశ్వరి స్టాఫ్ నర్సులు సరిత సుప్రియ ల్యాబ్ టెక్నీషియన్ రజిత హెల్త్ అసిస్టెంట్ వేణు ఏఎన్ఎంలు వినోద జ్యోతి శ్రీలత సుజాత రజిత లతోపాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు. 39

# యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఉరితీయాలి

### -ఉగ్రదాడిలోని మృతులకు కావొత్తులతో ఘన నివాళి

### మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి



**చిట్యాల,ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):**
జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్లో పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉరితీయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. ఏఐసిసి పిలుపు మేరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి ప్రధాన కూడలిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి చేకూరాలని కాగడాలతో, కొవ్వొత్తులతో ర్యాలీ చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షుడు గూట్ల తిరుపతి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కార్యదర్శి గడ్డం కొమురయ్య, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయ కొమురు, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

# ములుగు సిఐ సురేష్ ను కలిసిన అమ్మ బాబా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్

### - శాలువాతో సన్మానం, స్వీట్లు పంపిణీ




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు సిఐ దారం సురేష్ ను అమ్మ బాబాఖాన్ ఫౌండేషన్ చైర్మన్ బాబా ఖాన్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల ములుగు సిఐగా విధులు చేపట్టిన దారం సురేష్ ములుగు రావడం పట్ల బాబా ఖాన్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలువతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. పేద ప్రజలకు సాయం చేయడం అభినందనీయమన్నారు. అమ్మ బాబా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు చేసి పేద ప్రజలకు అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ బాబా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ బాబా ఖాన్, ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి వెంకట్ రెడ్డి, కార్యదర్శి సోయల్ ఖాన్, అజ్మీర నవీన్, కే. రాజు, మూడ్ అర్జున్, ఎండి రబ్బాని, ఎండి గౌస్, ఎండి సలీం, యోగిదాస్ పాల్గొన్నారు.

# ఎస్టీ వర్గీకరణ కోసం తుడుందెబ్బ ఆవిర్భావం

### -ఆవిర్భావ వ్యవస్థాపక అధ్యక్షుడు దబ్బగట్ల నర్సింగరావు స్వగ్రామంలో తుడుందెబ్బ వర్గీకరణ చైతన్యసభ

### -రేపు ఆదివాసీ జిల్లా కేంద్రం ఏటూరునాగారంలో సమావేశం

### -ఆదివాసీ సంఘాలు ఆదివాసీ జేఏసి అన్ని కుల ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో గురువారం ఆదివాసీ తుడుందెబ్బ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ)రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ ఆదివాసీ హాజరై మాట్లాడుతూ.. ఆదివాసీ తెగల్లో షెడ్యూల్ తెగల ఏబిసిడి వర్గీకరణ కోరుతూ 1996లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అమరుడు గౌరవ దబ్బకట్ల నర్సింగ రావు ఆశయ సాధనలో షెడ్యూల్ తెగల్లో ఏబిసిడి వర్గీకరణ జరగాలని గత 29 సంవత్సరాల నుండి ఆదివాసీ తుడుందెబ్బ ఆవిర్భవించింది. గత ఏడాది 2024 ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఎస్సీ ఎస్టీల్లో ఉప కులాలను అన్ని రంగాల్లో అభివృద్ధికొరకు ఆయా రాష్ట్రాలు వర్గీకరించాలని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణకు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్టీలలో చిన్న తెగల అభివృద్ధికి ఎస్టీ వర్గీకరణ కమిషన్ నియమించాలని కోరుతూ ఈనెల 25న ఐటిడిఏ కేంద్రంగా ఆదివాసీ జేఏసి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న ఆదివాసీ ప్రజలు, కుల, ప్రజా సంఘాలు ప్రజాస్వామికవాదులు బుద్ది జీవులు పాల్గొని విజయ వంతం చేయాలని చింత కృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దళిత రత్న నెమలి నర్సయ్య మాదిగ, తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్దన్, నాయకపోడ్ దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి గాలి సమ్మయ్య నాయక పోడ్, ఆదివాసీ పోరాటాల సీనియర్ నాయకుడు తవిటి నారాయణ, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకుడు వావిలాల స్వామి మాదిగ, తుడుం దెబ్బ ములుగు జిల్లా కార్యదర్శి ఈగ జగ్గారావు, తుడుందెబ్బ జిల్లా కమిటీ సీనియర్ నాయకుడు వజ్జ రాజు, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కోట సంపత్, తుడుందెబ్బ జిల్లా కమిటి కార్యదర్శి చెరుకుల రమేష్ , తుడుందెబ్బ వ్యవస్థాపక అధ్యక్షుడు దబ్బగట్ల నర్సింగరావు సోదరులు దబ్బగట్ల సాంబయ్య, ఒజ్జ గణేష్, వాసం రమేష్, పాయం నరేష్, గొంది వినీత్, తవిటి లక్ష్మీ, పెనుక రజిత, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకుల పై దాడికి నిరసనగా కొవ్వొత్తుల శాంతి ర్యాలీ

### -జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భువన సుందర్



**గణపురం,ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):**
గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేంపటి భువన సుందర్, తాజా మాజీ సర్పంచ్ మధాం మమత – సుధాకర్ గ్రామశాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్, అప్పాల శ్రీనివాస్, యాదవ కుల పెద్ద మనిషి పెంట చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కప్పల రవి కుమార్, మాదం పవన్, లక్కర్స్ సురేష్, కప్పల సంతోష్, సేగ్గం వేణు, రత్నం శేఖర్, దొంగరి మల్లయ్య, కోగిల ముకుందం మిట్టపల్లి సంతోష్, శ్రీ పెల్లి రవీంద్ర చారి, పోతరాజు నరేష్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు బయల్దేరిన ప్రభబండి

**-కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చల్లా**




హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి

ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా గీసుకొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొమ్మాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ఆర్చి వద్ద ఏర్పాటుచేసిన ప్రభబండిని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి . ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ఆర్చి నుండి కొమ్మాల బస్టాండ్ వరకు తానే స్వయంగా ప్రభబండిని నడిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. 57

## పాకిస్తాన్ టెర్రరిస్టుల శవయాత్ర..




పరకాల, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ పరకాల శాఖ ఆధ్వర్యంలో పాకిస్తాన్ టెర్రరిస్టుల శవయాత్ర మరియు పహిల్గాం తో ప్రాణాలు కోల్పోయిన హిందువులకు నివాళులు అర్పిస్తూ శుక్రవారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ కూడలి వరకు శవయాత్ర నిర్వహించి అనంతరం దహనం చేయడం జరిగింది. టెర్రరిస్టులు అందర్నీ నువ్వు హిందువా అని నిర్ధారించుకొని మరి హిందు అయినా వారి అందరిని చంపడం జరిగింది. ఇది పక్కాగా భారతీయ ఆత్మగా భావించే హిందువులను మాత్రమే చంపుతూ ఈ దేశ ఆత్మగౌరవం మీద దాడి చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా సహ కారదర్శి గండ్ర శ్రీనివాస్ రెడ్డి , విహెచ్పి పరకాల పట్టణ అధ్యక్షుడు పల్నాటి సతీష్, బజరంగ్దళ్ కార్యదర్శి పేరాల రమేష్, డా. రజనీకాంత్, గాజుల నిరంజన్, గణేష్, కొడకండ్ల శ్రీకాంత్, జయంత్ లాల్, మార్త బిక్షపతి , దార సతీష్, కానుగుల గోపినాథ్ , పాల్గొన్నారు.

## ఊరు వాడా ఉప్పెనలా కదులుదాం..

**ఓరుగల్లు మహాసభను విజయవంతం చేద్దాం.**

**బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి.**




పరకాల, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి

ఊరు వాడా ఉప్పెనలా కదులుదాం ఓరుగల్లు మహాసభను విజయవంతం చేద్దాం అని పరకాల పట్టణ బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి పిలుపునిచ్చారు. ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరుగుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబి సైనికులు కదిలి రావాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, మన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి కనీ విని ఎరుగని రీతిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో పరకాలను అభివృద్ధి చేశారని తెలిపారు. అలాంటి అభివృద్ధి ప్రదాత ఉద్యమాల ఖిల్లా వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ రజతోత్సవ సభను ఈ నెల 27న నిర్వహిస్తున్నా రని ఆ సభకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# కదం తొక్కుతూ వరంగల్ సభకు యువకుల పాదయాత్ర

**-నాడు లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి రామ దండు కదిలింది**

**-నేడు రేవంత్ అరాచకాలు ఎదిరించడానికి గులాబీ దండు కదిలింది**

**-మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**

**-పాదయాత్రకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నుండి గులాబీ సైనికులు రజతోత్సవ సభకు పాదయాత్ర ద్వారా బయలు దేరి ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ దేవాలయానికి చేరుకున్నారు. ములుగుకు చేరుకున్న సందర్భంగా వారికి మద్దతుగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి,మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి సంఘీభావం తెలిపారు. ఈమేరకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. 25 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సంద ర్భంగా గులాబీ సైనికులు పాదయాత్ర చేయడం సంతోషకరమైన విష యమ న్నారు.నాడు లంకలో రావణుడి అరాచ కాలను అరికట్ట డానికి రామదండు కదిలిందని, నేడు రేవంత్ అరాచకాలు ఎదిరించడానికి గులాబీ దండు కదిలిందని పేర్కొన్నారు. అనంతరం బడే నాగజ్యోతి మాట్లాడు తూ..తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష బిఆర్ఎస్ పార్టీయేనని.పాద యాత్ర చేస్తున్న గులాబీ సైనికులు భారీ బహిరంగ సభ వరకు చేరుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సందేశం విని ప్రజల్లో చర్చ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల మాజీ జడ్పీటిసి గై అశోక్ రుద్రమ దేవి,బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, వెంకటాపూర్ మండలఅధ్యక్షుడు లింగాల రమణారెడ్డి,మల్క రమేష్, ముడిగె రాజ్ కుమార్, అంతటి రాము,మాజీ సర్పం చులు,మాజీ ఎంపిటిసిలు, నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఐసిడిఎస్ సిడిపిఓలు సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):

ములుగు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో జిల్లాలో ఉన్న 4 ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ల నుండి సమగ్ర శిశు అభివృద్ధి అధికారులతో, సూపర్ వైజర్లతో, పోషణ్ అభియాన్ సిబ్బందితో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో భాగంగా సామ్,మామ్ (లోప పోషణ) పిల్లల పెరుగుదల పర్యవేక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,సామ్,మామ్ పిల్లలులేని అంగన్వాడీ కేంద్రాలను సూపర్ వైజర్లు తనిఖీ చేసి పిల్లలు నిజంగానే సామ్,మామ్ లో లేరని నిర్ధారించుకోవాలని వివరించడం జరిగింది. జిల్లాలో నవీనీకరణలో ఉన్న అంగన్వాడీ బిల్డింగ్స్, మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా,ప్రస్తుత స్థితిగతులను సిడిపిఓలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఉపాధి హామీ పథకం ద్వారా 18 నూతన



అంగన్వాడీ బిల్డింగ్స్ జిల్లా కలెక్టర్ సహకారంతో మంజూరుకాగా,నిర్మాణ స్థితిగతులపై చర్చించడం జరిగింది.జిల్లాలో స్వంత, రెంట్ ఫ్రీ భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలు శిధిలావస్థలో ఉంటే వెంటనే సమీపంలో ఉన్న అద్దె భవనాలకు మార్చాలని,పిల్లల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని సిడిపిఓలకు సూచించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30 నాటికి 65 ఏండ్లు పూర్తి చేసుకోబోయే అంగన్వాడీ టీచర్లు,ఆయాల వివరాలు సేకరించి తగు చర్యల నిమిత్తం సమర్పించాలని తెలిపారు. డిపార్ట్మెంటు ప్రవేశపెట్టిన మొబైల్ అప్లికేషన్స్ లో డేటా ఖచ్చితంగా అప్ డేట్ చేసేవిధంగా అంగన్వాడీ టీచర్లను పర్యవేక్షించాలని సిడిపిఓలకు,సూపర్ వైజర్ల సూచించారు. ఈ సమీక్షలో భాగంగా పూర్ సిగ్నల్స్, అంగన్వాడీ కం క్రేచ్ కేంద్రాల నిర్వహణ,బడ్జెట్,ఇతర శాఖ పరమైన అంశాలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సిడిపిఓ ప్రేమలత, తాడ్వాయి సిడిపిఓ (అదనపు బాధ్యతలు) విజయ,ఉమ్మడి జిల్లా ఐటి సమన్వయకర్త చీకుర్తి మహేష్,పోషణ్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ మమత, బ్లాక్ కో ఆర్డినేటర్లు వెంకట రాజు, ఇమ్మానుయెల్, విజేందర్,శ్రావణి,సూపర్ వైజర్లు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు ప్రభబండిని ప్రారంభించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి




సంగెం,గీసుగొండ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):

ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా గీసుకొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొమ్మాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ఆర్చి వద్ద ఏర్పాటుచేసిన ప్రభబండిని కొబ్బరికాయ కొట్టి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ఆర్చి నుండి కొమ్మాల బస్టాండ్ వరకు తానే స్వయంగా ప్రభబండిని నడిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం వాహనాలను తనిఖీ చేయాలి

**-జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాంపతి**



వాజేడు, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి తెలంగాణలోకి వచ్చే వరి ధాన్యం వాహనాలను ఆపి తనిఖీ చేయాలని ములుగు జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బి.రాంపతి అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామం వద్దగల అంతర్రాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రాన్ని(చెక్ పోస్ట్) జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ప్రారంభించి, చత్తీస్ ఘడ్ నుండి వచ్చే వరి ధాన్యం వాహనాలతో పాటు, స్థానిక వరి ధాన్యం వాహన వివరాలు తప్పకుండా రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఏటూరునాగారం సివిల్ సప్లై నయాబ్ తహసిల్దార్, సీనియర్ సహాయకులు సమ్మయ్య, జూనియర్ సహాయకులు నాగరాజు, మూర్తి, ఉదయ, ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు రూ 307 చెల్లించాలి

**-డిఆర్డిఓ మేన శీను.**


పరకాల, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి

పరకాల, నడికూడ, కమలాపూర్ మండలాల పరిధిలోని యంపీడీఓలు, ఏపీఓలు, ఈసీలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ నుండి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయినందున జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనికి వచ్చే విధంగా చూడాలని, వారికి ప్రతి రోజూ 307 రూపాయలు వచ్చేలా పని చేపించాలని ఏపీఓలు ,టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. కంప్యూటర్




ఆపరేటర్లు రోజు అందిన యంబీలు ఆదే రోజు చెల్లింపులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, కమలాపూర్ నడికూడ, యంపీడీఓలు గుండె బాబు, గజ్జల విమల, ఏపీఓలు ఇందిర, విద్యావతి, రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయండి



**ఆత్మకూరు, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):**
రేపు ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహా సభను విజయవంతం చేయాలని ఆత్మకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ లో బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు రాయరాకుల రవీందర్ అధ్యక్షత కార్యకర్తల సమమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ.. రేపు జరుగబోయే రజితోత్సవ మహా సభకు ఆత్మకూరు మండలం లోని అన్ని గ్రామాల నుండీ స్వచ్ఛందంగా 2500 మంది హాజరు అవుతున్నారని, కాంగ్రెస్ పాలనపై విరక్తి చెంది.. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చలేదని ప్రజలు అగ్రహం తో ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సావురే రాజేశ్వర్ రావు, పెద్దాపూర్ పాక్స్ మాజీ ఛైర్మెన్ నాగనబోయిన సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ కక్కేర్ల సుధాకర్ గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ బత్తిని వంశీ గౌడ్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు వనపర్తి శ్రీధర్, చల్లా వీరాభిమాని వేల్పుల గణేష్, నమిండ్ల రాజ్ కుమార్, కందికొండ నరేష్, ఎలుకటి బాలరాజు, వనపర్తి ప్రదీప్, కొత్త భిక్షపతి పాల్గొన్నారు.

## పోప్ ఫ్రాన్సిస్ కు ఘన నివాళులు అర్పించిన ప్రిన్సిపాల్ జోసఫ్ విజయ్ పాల్



**చెన్నారావుపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**
చెన్నారావు పేట మండలం పాపయ్యపేట గుడ్ షెఫర్డ్ స్కూల్ లో పోప్ ఫ్రాన్సిస్ చిత్రపటానికి పూలమాలవేసి , రెండు నిమిషాలు మౌనం పాటించారు. అర్జెంటీనా దేశంలో ఫ్రాన్సిస్ గొప్పతనాన్ని గురించి ఎంతో ఉన్నతంగా ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణ్, రాంబాబు, శంకర్ బాబు, రామ్ చందర్, యాకూబ్, శ్రీను, రాజు, ప్రభా, రజిని, మోహన్ లాల్, శంకర్, నాగరాజు, వరలక్ష్మి, సూర్య , విద్యార్థులు పాల్గొన్నారు.

## పహల్గామ్ మృతులకు నివాళులు అర్పించిన నెక్కొండ పౌరులు



**నెక్కొండ , ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):**
కాశ్మీర్ లోని పహల్గామ్ జిల్లాలో అమాయక ప్రజలపైన తీవ్రవాదులు దాడి చేసి 28 ప్రాణాలను బలిగొన్న ఘటనను నిరసిస్తూ హింసాకాండ చేసిన ముష్కరులను ఎట్టి పరిస్థితులలో వదలకూడదని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భారతదేశం శాంతియుతంగా ఉన్న ప్రజాస్వామ్య దేశమని, తమదేశంలో అన్నికుల, మతాల వారు ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్నారు. దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. అంతేకాకుండా అదే ఘటనలో మృతి చెందిన వారికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ నెక్కొండ పట్టణ అంబేద్కర్ సెంటర్ నుండి తెలంగాణ సెంటర్ వరకు కొవ్వర్తుల మార్చ్ ర్యాలీ నిర్వహించి వారి ఆత్మలకుశాంతి కలగాలని నివాళులు అర్పించారు . నెక్కొండ పట్టణ పౌరులు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# హిందువులు మేల్కొని సంఘటితమై దేశాన్ని రక్షిద్దాం..

**- దేశాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది..**
**- పగడాల కాళీ ప్రసాద్ రావు**
**- పాకిస్థాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం**



**ఆత్మకూరు, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):**
హిందువులు మేల్కొని సంఘటితమై దేశాన్ని భారత దేశాన్ని రక్షించు కోవాలని.. దేశాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని బీజేపీ నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం పాకిస్థాన్ దిష్టి బొమ్మతో ఆత్మకూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి దగ్ధం చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు వేణుగోపాలస్వామి ఆలయం నుండి ఆత్మకూర్ కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ ఊరేగింపు చేసి దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిధిగా బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరై మాట్లాడుతూ.. దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ముస్లింలు లేరని తనిఖీ చేసిన తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదులు పర్యాటకుల ఐడి కార్డులు చూసి, ఇంకా నిర్ధారణ కోసం వారి ప్యాంట్ విప్పి చూసి హిందువులని నిర్ధారించు కున్న తర్వాత వాళ్లను కాల్చి చంపేశారు. ఈ దేశంలో ఉన్న కొంత మంది ముస్లింలు మాత్రం హిందువులపై దాడులు జరిగితే మాత్రం స్పందించరు. అదే పాలస్తీనా లో దాడులు జరిగితే మాత్రం రోడ్డున ఎక్కి ధర్నాలు నిరసనలు చేస్తారు. వారికి తోడు కొంత మంది హిందువుల మద్దతు. మరి పశ్చిమ బెంగాల్లో కొన్ని రోజులుగా హిందువుల మీద దాడులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు, కిసాన్ మోర్చా నియోజక వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఓ బి సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్, మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు, మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు భయ్యా రమ రాజు, మానగాని శంకర్, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, బయ్య పైడి, పూజారి రవీందర్, రవ్వ శివప్రసాద్, రేచర్ల నరేష్, ముద్దేర గోపాల్, పీసాల సాంబయ్య, బయ్య శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, మాచర్ల స్వామి, లకిడే నాగరాజు, బత్తిని వీరస్వామి, కోరుకొప్పుల ప్రశాంత్, బలవంతుల శ్రీకాంత్, జిల్లెల్ల రజనీకాంత్, బోరిగం వీరన్న, పెండ్లి సుమన్, జక్కుల మహేందర్, వెల్దె శివ శంకర్, ఎర్రం రాంబాబు, నామాని అయిలయ్య, మన్నెం రాజిరెడ్డి, బండి శ్రావణ్ కుమార్, బయ్య సదానందం, బలబద్ర సాయిరాం, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి, కనుగుల గోపి, తోట మల్లేశం, బయ్య అఖిల్, గండి సాయి, ప్రీతమ్, బయ్య మాలగం మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు నాకు పట్టవు..?

**ప్రముఖ వ్యాపారవేత్త మాజీ కౌన్సిలర్ భర్త తీరిది..**
**కాలపరిమితి అయిపోయిన... అక్రమ కట్టడం...**
**నిద్రపోతున్న మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ యంత్రాంగం**




**నర్సంపేట,ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):**
రహదారి పక్కన యథేచ్ఛగా అక్రమ నిర్మాణం జరుగుతున్నా.. టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. రహదారి పక్కన పర్మిషన్ ఒక విధంగా, కట్టడాలు ఒక విధంగా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ.. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే నర్సంపేట పట్టణంలో ప్రధాన రహదారిలో అనుమతి లేకుండానే ఇంటి నిర్మాణం చేపట్టడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మాజీ కౌన్సిలర్ భర్త కార్పొరేషన్ ఆదాయానికి గండి కొట్టే పనిలో పడ్డారు. నగర పంచాయతీ పరిధిలో భూముల రేట్లు అమాంతం పెరగడంతో కొంతమంది వ్యక్తులు అడ్డదారిలో ఇంటి నిర్మాణాలు చేపడుతూ నిబంధనలకు పాతరేస్తున్నారు. దీనికోసం వారికున్న ధన బలంతో ప్రజాప్రతినిధుల,టౌన్ ప్లానింగ్ అధికారలను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారు అని ఆరోపణలు వెలివేస్తున్నాయి. ఈ విషయంపై పలు ఫిర్యాదులు రావడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ ఇంటి నిర్మాణదారుడికి నోటీసులు పంపించిన కానీ సదరు నోటీసులను భేఖారుచేస్తూ అధికారుల ఆదేశాల ను లెక్కచేయకుండా అర్ధ రాత్రి వేళల్లో భవన నిర్మాణాలు చేపడుతున్నట్టు ఆరోపణలు వెలివేస్తు న్నాయి. ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా ఆ ఇంటికి మొదటి స్లాబ్ వేయడంతో పాటు ఆ యజమాని ఇంటి నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో కాబోతుందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. టౌన్ ప్లాన్ అధికారిని వివరణ కోరగా ఇట్టి విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారి వివరణ కోరగా సదరు అధికారి మాట్లాడు తూ మున్సిపాలిటీ ఆక్టివ్ ప్రకారం మూడు సంవత్స రాల కాలం వ్యవధిలో నిర్మాణం చేపట్టుకోవచ్చని, మున్సిపల్ ఆక్టివ్ ప్రకారం ఉంది,అయినప్పటికీ సదరు యజమాని ధన బలంతో మున్సిపాలిటీ అధికారులను భయభ్రాంతు లకు గురి చేస్తూ, అధికారుల ఆదేశాలు లెక్కచేయకు ండా తన పని తాను చేస్తున్నాడని వాపోయారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**శాయంపేట ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):**మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలొ పనిచేస్తున్న వ్యవసాయ ఆధారిత రంగాల కూలీలకు ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం క్షేత్ర సీనియర్ కార్యకర్త పోరండ్ల భానుమతి ఆధ్వర్యంలో చల్ల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలంలో దృష్ట మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్నటువంటి కూలీల దాహాన్ని తీర్చడం కొరకు వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండటం కొరకై ప్రజ్వల్ నుండి మజ్జిగ ప్యాకెట్లను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో పని ఒత్తిడికి గురికావడం వల్ల మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి గురైనటువంటి సందర్భాలలో తప్పకుండా వేసవికాలంలో చల్లటి నీళ్లను కానీ పండ్ల రసాలు కానీ మజ్జిగ ప్యాకెట్లు కానీ నిమ్మరసం లాంటివి తిసుకోవాలని, శరీరంలో వడదెబ్బకు తగులకుండా తలపై చల్లని వస్త్రాన్ని పెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉదయం పూటనే వచ్చి పనిని పూర్తి చేసుకోవాలని, ఎటైనా ప్రయాణాలకు గాని పనులపై వెళ్ళినప్పుడు తప్పకుండా గొడుగు లాంటిది వెంట తీసుకొని వెళ్లాలని సంస్థ తరపున సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, వేణు, రాజేందర్, సందీప్, కిషన్ రావు, బక్కయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఉరి తీయాలి



**టేకుమట్ల ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో జమ్ము కాశ్మీర్ పహల్గం లో అమర్నాథ్ యాత్రికులపై దాడి చేసి చంపి,గాయపరిచిన ఉగ్రవాదులను ఉరితీయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉగ్రవాదుల దాడిలో యాత్రికుల మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్,బండ శ్రీకాంత్,సంగి రవి,సంపత్ రావు,వైనాలా రవీందర్,సదానందం, పెరుమాండ్ల క్రాంతి,చిరంజీవి,నరేష్, చంద్రమౌళి పాలుగోన్నారు.

## జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాడిని ఖండిస్తున్నాము..!

### -సంగం మండల ముస్లిం సోదరుల డిమాండ్



**సంగెం,ఏప్రిల్ , 25(ప్రజాజ్యోతి):** జమ్మూకాశ్మీర్లో పర్యాటకుల పై మరణానికి కారకులైన వారందరినీ ఉరి తీ-యాలని జామా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నమాజ్ అనంతరం ర్యాలీ ప్రదర్శన చేస్తూ అంబేద్కర్ సెంటర్లో తీవ్రవాదులు అంతం చేయాలి జమ్ము కాశ్మీర్లో మరణించిన వారందరికీ జోహార్లు అర్పిస్తూ వాళ్ల ఆత్మ శాంతి కలగాలని మండల హెడ్ క్వార్టర్ లో ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు మాన్సూర్ అలీ,ఎం. డి. ఇస్మాయిల్,మహ్మద్ పాషా హాజరై మాట్లాడుతూ...జమ్మూకాశ్మీర్లో అందమైన ప్రదేశాలలో పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి చేయడం బాధాకరం అని అందమైన ప్రదేశం అక్కడికి అనేక రాష్ట్రాల నుంచి పర్యాటకులో పర్యటన చేస్తుంటారని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారందరినీ ఉగ్రవాదులు వెంటాడి వెంటాడి కాల్చి చంపిన ఘటన తీవ్రవాదులు. ఈ తీవ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ అన్ని దేశాలతో ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్చించి ఈ ఉగ్రవాదులు ఏ దేశానికి సంబంధించిన సమితిని ఏర్పాటు చేసి అందులో ఈ చర్చ జరపాలని అన్నారు. ఒకరిని సంపే హక్కు ఎవరికి లేదని ఈ 28 మంది మరణానికి కారకులైన వారందరినీ ఉరి తీయాలని ప్రపంచంలో భారతదేశంలో నివసిస్తున్నారని వాళ్ల పిల్లలు వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ఈ ఉగ్రవాదులు చేసిన దాడికి మరణానికి కారకులైన ఈ ఉగ్రవాదులను ఈ దేశం నుండి తరిమికొట్టి వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ సాబ్,వాజీ సాబ్ సైన్యం,నాయకులు కాజా పాషా,ఎం. డి సోయల్,వలి సాబ్ సైకిల్ షాప్ ముందు ఫక్రుద్దీన్ షాప్ దిన్ సాబ్ మిగతా ముస్లిం లందరూ పాల్గొన్నారు.

## కాశ్మీర్ పహాల్గం మృతుల ఆత్మశాంతికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**కొత్తగూడ ఏప్రిల్ , 25 (ప్రజాజ్యోతి):** జమ్ము కాశ్మీర్ పహల్గాం లో ఇటీవల పర్యాటకులపై ఉగ్రవాదులు భారతీయుల పైన జరిపిన దాడికి నిరసనగా నేడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వజ్జ సారయ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం మేరకు క్రమశిక్షణ కలిగి హింసను వీడి శాంతి సిద్ధాంతాలతో సాంప్రదాయ కట్టుబాటులతో స్వయం శక్తితో నిస్వార్థంతో భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలు బాగుండాలని కోరుకునే భారతదేశ సంస్కృతి గొప్పది గాంధీ నెహ్రూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ఇలా ఎందరో మహానుభావులు దేశ అభ్యున్నతి కోసం భారతదేశ ప్రజలంతా ఐక్యతగా ఉండాలని ప్రతి దేశంతో పాటు ప్రజలను గౌరవించాలని అలాంటి భారతదేశ సంస్కృతి గొప్పతనాన్ని వారు అందించారు అదే స్ఫూర్తితో భారతదేశ ప్రజలంతా ప్రేమానురాగాలతో సాంప్రదాయ పద్ధతిలో క్రమశిక్షణ కలిగి ఉన్న దేశం ఏకైక దేశం భారతదేశం ఇలాంటి భారతదేశం అభివృద్ధి చెందుతుంటే పాకిస్తాన్ ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ పహల్గాం లో ఒక అమాయకున్ని ఉగ్రవాదులు కాల్చి చంపి ఒక భరత మాత ముద్దుబిడ్డని చిత్ర హింసలు పెట్టి వారు ప్రాణాలు తీసిన తీరును కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన తీవ్రంగా ఖండిస్తున్నాం !! **ఖబర్దార్ పాకిస్తాన్ గ్రవాదుల్లారా.**

హింసను వీడి శాంతిని కోరుకునే మేము భారతదేశ ప్రజల యొక్క పౌరుషాన్ని చూశారనుకో ... మీ దేశంలో ఒక్కరు కూడా ఉండరు ఇక సహించేది లేదు మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయి అని అన్నారు .ప్రాణాలు కోల్పోయిన పర్యటకుల వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని మనసారా వేడుకుంటూ.. భగవంతుని ప్రార్థిస్తూ... నేడు కొత్తగూడ మండలం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న. భానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి. మాజీ జెడ్పిటిసి పులి పులుసం పుష్పలత శ్రీనివాస్. బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ. ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, నోముల ప్రశాంత్, రంజిత్ మల్లెల రణధీర్ మాజీ సర్పంచ్. హలవత్ సురేష్ మాజీ ఎంపిటిసి. సోలేం వెంకన్న. బీరెల్లి సతీష్, సిహెచ్ మహేందర్. దేవర శ్యాంసు ందర్. జనగాం భద్రయ్య స్వామి నాయక్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.